క్లుప్తంగా

శ్రీతిరుపతమ్మ ఆలయ పాలకవర్గం నియామకం

పెనుగంచిప్రోలు: రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీతిరుపతమ్మవారి ఆలయ పాలకవర్గ నియామకానికి సంబంధించి సోమవారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ జీవో జారీ చేసింది. జంగాల శ్రీనివాసరావు, కాకాని అలేఖ్య, పాలాది వెంకటరమణ, పండితి కోటేశ్వరరావు, సీహెచ్ వెంకటరమణ, బోశెట్టి విజయలక్ష్మి, చందాల భవాని, వీర్ల రమణ, దేవరకొండ పద్మ, కొలిపాక రాము, మర్రెబోయిన దుర్గారావులను నియమిస్తూ జారీచేసింది. జీవో ప్రతులు తమకు అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దీంతో కొద్దిరోజుల్లో ఆలయ నూతన పాలకవర్గం కొలువుతీరనుంది.

నేడు ఇంటర్వ్యూలు

నందిగామ: డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు జరుగుతాయని సిడిపిఓ భాగ్య రేణుక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటకు ప్రారంభమయ్యే ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారు తప్పనిసరిగా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె సూచించారు.

ఎస్‌ఐలతో సమీక్ష



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక సీఐ కార్యాలయంలో జగ్గయ్యపేట సర్కిల్‌లోని ఎస్‌ఐలతో నందిగామ ఏసీపీ జనార్దన్‌నాయుడు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేసు ఫైళ్లను పరిశీలించి, వాటి సత్వర పరిష్కారానికి తగు సూచనలు చేశారు. సీఐ జానకీరామ్, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు ఎస్‌ఐలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన

చిల్లకల్లు(జగ్గయ్యపేట): స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బాల్య వివాహాల నియంత్రణ, పిల్లల దత్తత, డ్రగ్స్ నివారణపై అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో లక్ష్మీభార్గవి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రాజెక్టు పరిధిలో ఇప్పటి వరకు 11 బాల్య వివాహాలను అడ్డుకుని ఇరువురు తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించినట్లు చెప్పారు. బాల్య వివాహాల సమాచారాన్ని 1098 నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని ప్రజలను కోరారు. ఎంపీడీవో రమేష్‌బాబు, ఏసీడీపీవో నాగమణి, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వరరావు, అంగనవాడీలు పాల్గొన్నారు.

స్పందనకు 16 అర్జీలు

నందిగామ: డివిజన్ పరిధిలోని ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో పి.సాయిబాబు కోరారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఆయా సమస్యల పరిష్కారం కోరుతూ ఆయా మండలాల ప్రజల నుంచి 16 అర్జీలు అందినట్లు ఆర్డీవో తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తొమ్మిది అర్జీలు, గృహనిర్మాణశాఖకు రెండు, పంచాయతీశాఖకు రెండు, మున్సిపల్, పోలీసు, ఇతరశాఖకు సంబంధించి ఒక్కో అర్జీ అందినట్లు చెప్పారు.

9న జాతీయ లోక్ అదాలత్

నందిగామ: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు పట్టణంలోని జిల్లా 16వ అదనపు కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుల పరిష్కారానికి సుముఖంగా ఉన్నవాళ్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌ను వినియోగించుకోవడం ద్వారా ఖర్చు, సమయం కూడా ఆదా చేసుకోవచ్చని సూచించారు.

విద్యాప్రణాళిక తయారీపై హెచ్‌ఎంలతో సమావేశం

జుజ్జూరు(వీరులపాడు): పాఠశాల స్థాయి విద్యా ప్రణాళికల తయారీలో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి సూచించారు. మండలంలోని జుజ్జూరులో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ ప్రణాళికల తయారీలో భాగంగా ఈ నెల 21, 22తేదీలలో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభలో అన్ని విషయాలు చర్చించి సిఫారసు చేసిన అంశాలను క్రోడీకరించి తయారు చేసిన మండల విద్యా ప్రణాళికను మంజూరు చేస్తామని చెప్పారు. సమావేశంలో ఎంఈవో కెనడీ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

నందిగామ: స్వామి వివేకానంద సేవాసమితి సౌజన్యంతో మండలంలోని కంచల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. గ్రామంలోని పెర్నా రాధాకృష్ణమూర్తి గ్రంథాలయంలో 18నెలలపాటు మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిబిరాన్ని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీధర్ ప్రారంభించారు. శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

మహిళాభివృద్ధికి జగనన్న కృషి



దొడ్డదేవరపాడులో నాయకులతో ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



నందిగామలో డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వీరులపాడు: మహిళా సాధికారత సాధించడం ద్వారా సుస్థిర సమాజాన్ని సృష్టించవచ్చని నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుకనుగుణంగా పాలన సాగిస్తూ మహిళలు అన్నిరంగాల్లో ముందజలో ఉండేలా వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మండలంలోని దొడ్డదేవరపాడు, కంచికచర్ల మండలం మోగులూరు గ్రామాల్లో సోమవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని సచివాలయాలలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వాములను చేయడమే కాకుండా నామినేటెడ్ పదవులలో సైతం 50శాతం రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. గత టీడీపీ ప్రభుత్వం మహిళల రక్షణ, భద్రత, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించగా, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి కృషి చేస్తూ మహిళా పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంద్యాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, కంచికచర్ల వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

ముక్త్యాల(జగ్గయ్యపేట): అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ముక్త్యాలలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద ఆయా సంక్షేమ పథకాల లబ్ధిదారుల డిస్‌ప్లే వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ షౌడ్దీన్, గ్రామ పార్టీ కన్వీనర్ యండ్రాతి రవి కుమార్, యూత్ కన్వీనర్ బజారు సాయి, గ్రామపార్టీ నాయకులు దాది బ్రహ్మం, వెంకటనరసయ్య, సాదం రాజేశ్వరి, మక్క సూర్యనారాయణ, కాశీం, గోవిందు, జంగాల వాసు పాల్గొన్నారు.

నవరత్నాలు..ప్రగతి రథచక్రాలు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నవరత్నాల పథకాలు రాష్ట్ర ప్రజల ప్రగతి రథచక్రాలు అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ కొనియాడారు. పట్టణంలోని 15,16వ వార్డుల పరిధిలోని ఎనిమిదో సచివాలయం, చందర్లపాడు మండలం వెలదికొత్తపాలెం గ్రామసచివాలయం వద్ద సోమవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా సచివాలయాలలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన సిద్ధాంతాలను ఎలా అమలు చేస్తున్నారనే విషయాన్ని నాలుగున్నరేళ్లుగా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కంటే మిన్నగా మంచిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వాల హయాంలో పూర్తి నిరాదరణకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వంలో మంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులతో సముచితస్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి రానున్న ఎన్నికలలో సైతం ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ అచ్చి దివ్య, వార్డు కన్వీనర్లు ఓర్సు జ్వాలా, అచ్చి శ్రీకర్, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాసరావు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



ముక్త్యాలలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

పెనుగంచిప్రోలు మండలంలో..

శివాపురం(పెనుగంచిప్రోలు): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఉపసర్పంచ్ తాళ్లూరి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లగడపాటి మోహనరావు కొనియాడారు. మండలంలోని శివాపురంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు జగనన్న పాలనలో జరిగిన సంక్షేమ, అభివృద్ధికి సంబంధించిన లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తుచేశారు. జగనన్నకు అందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు లగడపాటి జనార్దన్, కురువెళ్ల రాయప్ప, లగడపాటి కృష్ణారావు, సురేష్, ఏలూరి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జైత్రయాత్రలా సామాజిక సాధికార యాత్ర

ప్రభుత్వ విప్ ఉదయభాను



మాట్లాడుతున్న విప్ సామినేని ఉదయభాను

పెనుగంచిప్రోలు: బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, రాజ్యాధికార ప్రాధాన్యతతోపాటు సంక్షేమ పథకాలను మునుపెన్నడూ లేనివిధంగా అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఈనెల 24న జగ్గయ్యపేటలో జరుగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహణపై స్థానిక తంబరేణి గార్డెన్స్‌లో సోమవారం పెనుగంచిప్రోలు మండల స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన సామాజిక సాధికార యాత్ర ఓ జైత్రయాత్రలా సాగుతోందన్నారు. 24న జగ్గయ్యపేటలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన అన్ని సామాజిక వర్గాలకు చెందిన లబ్ధిదారులు పెద్దసంఖ్యలో పాల్గొని జగనన్నకు మద్దతు పలకాలని కోరారు. ముఖ్యమంత్రి ఆశయ సాధన కోసం మనమంతా శ్రమించాలన్నారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, కెడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, వైస్ ఎంపీపీలు కనగాల శ్రీనివాసరావు, గుంటుపల్లి వాసు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: నియోజకవర్గంలోని జగ్గయ్యపేట పట్టణంలో ఈ నెల 24న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. మండలంలోని అనుమంచిపల్లి, తక్కెళ్లపాడు, గౌరవరం గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని కోరారు.కేడీసీసీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ మండవ శ్రీనివాసగౌడ్, సచివాలయ కార్యదర్శి షౌడ్దీన్, మండల యూత్ కార్యదర్శి బజారు సాయి పాల్గొన్నారు. అదేవిధంగా ఆదివారం రాత్రి మండలంలోని మల్కాపురం, గండ్రాయి, షేర్‌మహ్మద్‌పేట గ్రామాల్లోని పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఉదయభాను సమావేశమై సాధికారయాత్రను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

సాధికార యాత్రకు ముస్లింలు తరలిరావాలి



సమావేశంలో పాల్గొన్న ముస్లిం నాయకులు

జగ్గయ్యపేట అర్బన్ : జగ్గయ్యపేట పట్టణంలో ఈనెల 24వ తేదీన జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో ముస్లింలంతా పెద్దసంఖ్యలో పాల్గొనాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నియోజకవర్గం, పట్టణ అధ్యక్షులు రన్ హుస్సేన్, షేక్ మొహిద్దీన్ పిలుపునిచ్చారు. స్థానిక షాదీఖానా వద్ద సోమవారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ ముస్లిం మైనార్టీల ప్రత్యేక సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా, దర్గా కమిటీ చైర్మన్ షేక్ ఖాజా, షాదీఖానా చైర్మన్ షేక్ బాషా, జామియా మసీదు కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందని వివరించారు. సాధికార బస్సు యాత్ర సందర్భంగా జామియా మసీదు వద్ద నుంచి నిర్వహించే భారీ ర్యాలీలో ముస్లింలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, జామియా మసీదు ప్రెసిడెంట్ ఖాజా మొహిద్దీన్, ఎస్‌డీ.సయ్యద్ ఆలీ, పేట మండల సచివాలయాల కన్వీనర్ షాబుద్దీన్, పఠాన్ అక్బర్‌ఖాన్, షేక్ జలీల్, షేక్ మూసా, గౌరవరం బాల్‌సైదా, రెహ్మాన్‌సాబ్, జాన్‌బాషా, రహంతుల్లా, అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

అల్లూరు(వీరులపాడు): జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి ఉచిత కొళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీటిని సరఫరా చేస్తామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మండలంలోని అల్లూరులో జలజీవన్ మిషన్ పథకం నిధులు రూ.48లక్షలతో చేపట్టిన పైపులైన్ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు సరిపడా మంచినీటిని సరఫరా చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ బందెల రాణి, ఏఎంసీ చైర్మన్ కోటేరు మల్లేశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, నాయకులు కోటేరు సూర్యనారాయణరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కుంపటి శ్రీను, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



బహుమతులు అందజేస్తున్న విప్ ఉదయభాను



బహుమతులు అందజేస్తున్న గాంధీ, నాగమణి



వత్సవాయిలో విజేతలతో ప్రజాప్రతినిధులు

జగ్గయ్యపేట: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సూచించారు. పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయభాను మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన వికాసం, ఉన్నత విద్యకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయన్నారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల విజేతలకు ఉదయభాను బహుమతులు అందజేసి అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, తన్నీరు నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

కొణకంచి(పెనుగంచిప్రోలు): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయ శాఖలో సోమవారం నిర్వహించిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆయా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ గోనెల దేవి, వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి మధు పాల్గొన్నారు. అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు గ్రంథాలయ శాఖల్లో జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, కొత్తపల్లి పెంటయ్య, గంగూరి ప్రసాద్, సయ్యద్ జాన్‌మియా, గ్రంథాలయాధికారులు సీహెచ్ మధుబాబు, రామచంద్రుడు పాల్గొన్నారు.

కంచికచర్లలో..

కంచికచర్ల(వీరులపాడు): కంచికచర్ల గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. విజేతలకు ఎంపీపీ మలక్ బషీర్ బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి రామచంద్రుడు, ఎంఈవో బాలాజీ, ఎంపీటీసీ ఎన్.నరసింహారావు, వేల్పుల శ్రీనివాసరావు, ఇస్మాయిల్, రంగిశెట్టి వెంకటేశ్వర్లు, పేరయ్య, శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సభ సోమవారం జరిగింది. ఆయా పోటీల విజేతలకు ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, సర్పంచ్ భూక్యా సీతమ్మ బహుమతులు అందజేసి అభినందించారు. గ్రామపెద్దలను సత్కరించారు. గ్రంథాలయ నిర్వాహకుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన ఆయా పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి, స్థానికులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్ద పీట



మాట్లాడుతున్న విప్ సామినేని ఉదయభాను

చిల్లకల్లు(జగ్గయ్యపేట): రాష్ట్రంలో మహిళా సాధికారిత సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సమాఖ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణాలతోపాటు స్వశక్తితో ఎదిగేందుకు రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల, ఎంపీడీవో రమేష్‌బాబు, చేనేత విభాగం జిల్లా కన్వీనర్ పెంటు శ్రీనివాసరావు, ఏపీఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు



నందిగామలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నందిగామ: కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో భక్తులు ఆలయాలకు పోటెత్తారు. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తుల రాక ప్రారంభమైంది. నందిగామ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. నందిగామ శివారు పల్లగిరి గుట్టపై ఉన్న భవాని శంకర స్వామి స్వయంభు శివలింగం, రైతుపేట డౌన్‌లో మున్నేటి తీరంలోగల విజ్ఞాన నందీశ్వరస్వామి వారి ఆలయాల్లో భక్తులు అభిషేకాలు చేశారు. దాములూరు కూడలి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. వైరా, కట్టలేరు సంగమ ప్రాంతంలో భక్తులు పుణ్య స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయా గ్రామాల్లోని శివాలయాలు ప్రత్యేక పూజలు, కార్తీక దీపోత్సవాలతో కళకళలాడాయి.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. మక్కపేటలోని ద్వాదశ జ్యోతిర్లింగ అయ్యప్ప స్వామి ఆలయం, కాశీవిశ్వేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, లింగాలలోని ఉమామహేశ్వర స్వామి, వత్సవాయి, దబ్బాకుపల్లి, పోలంపల్లి, భీమవరం, మంగొల్లు, కంభంపాడు గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

మండలాభివృద్ధిపై సమీక్ష

నందిగామ: గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాలలో ధాన్యం నిల్వచేసే సంచులను అందుబాటులో ఉంచితే రైతులకు మేలు చేకూరుతుందని మండల పరిషత్ సభ్యులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అరిగెల సుందరమ్మ అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. పంట పొలాలకు నీరందేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు అధికారులను కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసికోల్లాసం



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్ : ఆధ్యాత్మిక చింతన మానసికోల్లాసాన్ని కలిగిస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ సూచించారు. పట్టణ సమీపంలోని అనాసాగరంలో ఏర్పాటు చేసిన సత్యసాయి భజన మండలిని సోమవారం ఆయన ప్రారంభించారు. ముందుగా సత్యసాయి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అరుణకుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోపాటు సేవాభావంతో సత్యసాయి సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ సేవా కార్యకలాపాలకు తనవంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, కంచికచర్ల ఏఎంసీ మాజీ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, నాయకులు కరి రవీంద్ర, చాపల మల్లికార్జునరావు, ఓర్సు జ్వాలా, తానూరి రాము, సేవా సమితి ప్రతినిధులు వాసుదేవరావు, భక్తులు పాల్గొన్నారు.

సంకల్పయాత్ర నిర్వహణపై అవగాహన



మాట్లాడుతున్న డీపీవో జయచంద్ర గాంధీ

చిల్లకల్లు(జగ్గయ్యపేట): జిల్లాలో త్వరలో నిర్వహించనున్న భారత్ సంకల్పయాత్రను అధికారులు విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రాత్రి ఆయన జగ్గయ్యపేట నియోజకవర్గస్థాయిలోని అన్నిశాఖల అధికారులతో వీక్షిత్ భారత్ సంకల్పయాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాకు ఈ సంకల్ప బస్సు యాత్ర రానుందని చెప్పారు. ఎంపీడీవోలు రమేష్‌బాబు, సిద్దారెడ్డి, ఈవోపీఆర్డీలు మాధవి, శ్రావణ్, శ్యామ్, పద్మజ పాల్గొన్నారు.

డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరమైన చోట డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. స్థానిక 10వవార్డులో మినీ బైపాస్‌రోడ్‌లో చిరునగర్ నుంచి జేఆర్సీ కళాశాల వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రెయిన్ నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ రామలక్ష్మి, వైఎస్సార్ సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, నాయకులు కాశి కిషోర్, మున్సిపల్ డీఈ, ఏఈలు శివకోటేశ్వరరావు, హనుమంతరావు, ప్రవీణ్, తాజ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.